జనానా

[కథ]

శ్రీ అనిశెట్టి వెంకట సుబ్బారావు

వాకిలి ఓరగా మూసివుంది. అద్దం చేత పుచ్చుకొని గడ్డం నిమిరి, రాని, ఒత్తి... పెదవివిరిచి, పంచలో ప్రాకు యన్న కొడుకుని గదిమి తలుపు తక్కిమని విసిరికొట్టి, అక్కడే తిరిగి అద్దం చూచుకుంటున్నాడు. మాధవశర్మ కాకులతో మేలుకుంటాడు. హటాత్తుగా ప్రక్కమీదినుంచి లేచి భార్యను లేపుతాడు. రాత్రి నడిచిన కలలన్నీ భార్య వినాలి. అవి కలలో కాపోహూడా ఊహించలేని కలలు. పాశంవిసే పిల్లవాని చెదురూ, జాగ్రతా, భార్యకళ్లలో దృశ్యం కావాలి. మాధవశర్మ మనస్సులో తాడు తెగిన గోలిపటాలు లకులు ఎగిరిపోతున్నవి కొన్ని మాసాలనుంచి.

తలుపు తీయిస్తాడు. ఆడుగు బైటికి వెయ్యడు. ఎందుకు బైటికి. ప్రక్క, ఈజీచైర్, అద్దమూ, గ్రామఫోనురికార్డులవిగాని పేర్లూ, పత్రికలు పుస్తకమూ నిర్జీవసహచారులు అతనికి. భార్య సహచారిణి, శిష్యురాలు, ఆప్తకోటి. మరి ఒకనీడ, స్వరూపమై, సుగంధమై ఇంటివాకిలివెనుక మాధవశర్మ చూపులలో అదృశ్యంగా మెసలుతూ వెన్నంటుతున్నది.

ఎండకు నల్లగా వాడిన పొట్టతీగ ఆకుల మధ్య తెల్లని ఎండ, పాలతో నింపిన వెండి పళ్లెములవలె నేలమీద వాలింది. ఎదుటపాగి వెళ్లిపోతున్న వెంకుటిపంచపైన, ఉదయ కాంతికి, మెరిసే బంగరుముద్దవలె స్ఫటికపు ముక్కలు రెండు తళతళలాడుతున్నవి. ఎండలో, అద్దం ఒంపుగా ఎత్తినల్లని మృదువైన పుచ్చులు కడుతున్న గడ్డంమీద మెత్తగా వేలునడుపుకున్నాడు మాధవశర్మ. వెనుక అదేమిటి? నల్లపిల్లి చీలిన కనుపాపలతో తనవంక తీక్ష్ణంగా చూస్తున్నట్టు కన్పించింది అద్దంలోనుంచి. మీకదుగదా హటాత్తుగా? అద్దం మరి వంకరగా తిరిగింది. బంగారు ముద్ద? వెనుకనుంచి 'తళుక్' మని మెరిసింది. 'జానా?' మాధవశర్మ గిరుక్కున వెనుదిరిగి చూచాడు.

దొంగకన్నువలె, మంత్రగాని ఆయుధం వలె స్ఫటికం నమ్మకంగా మెరుస్తున్నది.

మాధవశర్మ కొడుకు నెత్తుకొని పల్లసందులో నమలే గిలకపండు నేలకు విసిరాడు, వెళ్లి ప్రక్కమీద కూనుని "నిన్నే!" అని కేకవేశాడు. పళ్లెములలో పాలుత్రాగలేని పిల్లి ఆవలించి, పెంకుపంచమీద 'తళతళ' పరుగెత్తి మరొక ఇంటికి వెళ్లిపోయింది. మాధవశర్మ ప్రక్కను కరుచుకొని పడుకున్నాడు.

"వస్తున్నావా!" కేకమళ్లీ వచ్చింది. పిందుతున్న తిక్కిసుడ్లలు కక్కిన నీటితుంపురులు నల్లని ధారగా నాగినచ్చి ఆరి, ప్రవాహంగా నిండుకుంటున్నవి.

"కాఫీ పెట్టు!"

వెళ్లిపోతూ అన్నది "పాడి లేదు!"

"పోనీ పాలే ఇవ్వు!"

పలకలేదు. "చీనీ లేదా! పోనీ ఒట్టిపగరుపాలే ఇవ్వు"

జవాబు లేదు.

"వస్తున్నావా!" అంత గట్టిగా మాధవశర్మ పిలిస్తే భార్య రాకుండా ఉండదు.

వచ్చింది తిడిగానంగా నీటిధార తిరిగి వచ్చింది. నిలిచి చాలా పెద్దదై, గుండ్రనై, పొక్కిపోతున్నది.

"ఏమిటి!"

"ఏపీ పాలు?" మాధవశర్మ నవ్వుతాడు జానకి నవ్వలేదు!

"ఏమినవ్వులండీ మీకు"

"పోనీలే పిల్లనా బ్లైస్తుకుపో!"

"ఈ ఒక్కబట్టా ఉతికి వస్తా!"

"ఊఁ..."

జానకి వెళ్లిపోతున్నది. బిడ్డను చేతులలో పూపుతూ మాధవశర్మ పడమటింటిలోనికి వెళ్లాడు. చాపపైని నిద్రతూగుతున్న బిడ్డను ఉంచాడు. కిటికీలోనుంచి గాఢమైన ఏదో వాసన వేస్తున్నది. ఆమూలకు గవాక్షం మసకకన్నులోనుంచి దృష్టి పారించగు. తలుపులు తెరిచాడు కిటికీని. వ్రేళ్లు అరలన్నీ తడుము సున్నవి. వాసనకు తగిన, దారంచిన్న పొట్లం ఒక్రేళ్లకు తాకింది. 'జైనా' తీశాడు బయటికి మొన్న మామగారి బంధువులు వచ్చినప్పుడు నారాయణరావుపద్ద అరువు తెచ్చి మర్యాద చెయ్యగా మిగిలిన పొట్లము ఇదుగో ఉండింది జిలేబీయుక్కు! క్రింద కళ్లు పొడిచినపొడిని చెతికిన్నై. మామగారి బంధువులకు జిలేబీ ఎక్కువ కాలేదు. మిగిలిపోయింది తీసుకుపోలేని వాసన.

"నిన్నే!"

"ఓయ్!"

"నువ్వు పాలు తీసుకురా... మీబంధువులు మిఠాయి దాచివెళ్లారు!" అతని అట్టహాసపునవ్వు దొడ్డిసుమ్మం ఊడ్చేజానకి సుండెని కంపింపచేస్తున్నది.

"ఇదు రా!"

బిడ్డ చాపమీద కదిలాడు. చేతిలోని పొట్లాంకాయితం బిడ్డమీద విసిరికొట్టాడు. ప్రక్కమీద వచ్చి వాలాడు.

"నిన్నే నే! ఇటురా ముందు"

నొసటిమీద రేఖలు కూడుకున్నవి. నవ్వూ నవ్వాడు.

జానకి వస్తూ అనుకున్నది.

'నాకర్మ' వెనుకవంటగది ఉపవాసం చేసేనోటివలె దినులుగా దినులుగా చూస్తున్నది.

"ఏంచేస్తున్నావ్ జానకీ; నవ్వూ..."

"నవ్వినట్టే వుంది..."

"పిచ్చిదానా! మన కేమే...ధస్!మనకు కొంగు వేయి లే...నవ్వూ"

జానకి తలవంచుకుని నిలిచింది.

"చేతిలో ఆ కర్రముక్క దేనికీ...ఏం చేస్తున్నావ్ లోపల..."

"ఎలుకలవస్తున్నట్లుంది...గోడప్రక్కన చిన్నకన్నం అయింది...పొస్తాయేమోనని"

"మనగాదె లన్నీ భద్రం చెయ్ జానకీ... ఎలుకలు ఏరాత్రి వేళో ఎత్తుకుపోగలవు తెలిసిందా...!" మాధవశర్మ బోర్లా పడుకుని కళ్లుమూసుకున్నాడు. భర్తవంక దీక్షగా దీనంగా చూస్తూ జానకి కొంగుతో కళ్లు అద్దుకున్నది.

తిలాలున అన్నాడు కళ్లురెండూ, రెండు హస్తాలతో కప్పుకున్నాడు.

"జానకీ! పడమటింటిగూల ఎవరో వున్నారు చూచిరా!"

"ఎక్కడికీ...ఎవరుంటారు!"

"కాదు జానకీ తప్పక ఎవరో ఉన్నారు చూడు ... ఇప్పు డెక్కణ్ణుంచేగూడా పిలిచిందీ..."

"పిలిచారు! ఎవరు పిలిచారు!...రోజూ ఇంతే...మన ఇంట్లో మనంతప్ప ఎవరమున్నాము?"

"చూడు జానకీ! వెళ్లు"

"ఇదేమిటండీ!" జానకి ఆతురతగా వెళ్లింది. చెయ్యి విరిగిపోయి ధూళిపట్టిన కూర్చీ ఒకటుంది, తెరిచిన కిటికీ తలుపులు, రెండు బుట్టలు, ఖాళీగా వున్న ధాన్యం పోసుకునే బిందె, బోర్లా వేసిన పెసలబుట్ట—చాపమీద సుఖనిద్రలో బిడ్డ.

"జానకీ! ఎవరున్నారు?" మాధవశర్మ కథలలోని రాక్షసి చేతిలో పడిన శిశువు ఆక్రందించినట్లు—

"జానకీ!" అన్నాడు.

జానకి వచ్చి "ఎవరుంటారండీ! రోజూ ఇదేమాట మీకు" అన్నది.

తన ప్రక్కనే చోటు చూపి "ఒకనిముసం కూచో జానకీ!" కూచున్నది.

"మీరు దిరులు పడకండి" అన్నది.

ఎవరో తలుపు తట్టినట్టు విన్పించింది.

"ఇది నీ కర్మలే— మన ఇంటికికూడా ఎవరో వస్తున్నారు తలుపు తీయి."

పీధివాకిలి తెరచుకుని బైటి అలికిడి రయి మని ఇంట్లోకి ప్రవహించింది.

"అబ్బ! తలుపు వెయ్యమను" విసుగుకున్నాడు మాధవశర్మ.

"ఊన్నా" రని లోపలికి వెళ్లింది జానకి, పిల్లి లేవని పొయిమీద ఏమి వార్చుదామా అని యోచిస్తూ, దొడ్డి సుమ్మంవద్ద వేప చెట్టు కొమ్మలపైని కాకిగూడువంక పరధ్యానంగా చూస్తున్నది.

మాధవశర్మ పిలిచాడు. "కొంచెం మంచినీళ్లే నా అంగుకోరాదూ పెద్దమనిషి ఇంటికి వచ్చినప్పుడు" అన్నాడు.

"దాని తొడు తెగ. పొలమారిపి ప్రాద్దంత ఎక్కిక్కి తేనేగాని రాదోయ్...కొంచెం కాఫీ ఐనా పెట్టుసుందామా అంటే."

మిత్రుడు వాకిలి దైట పైకిలు ఉన్నదిగదా అని చూచుకొని, సంతృప్తిపడి, మాధవశర్మవంకకు తిరిగాడు. దయ దలిచినట్టు ప్రస్తావించాడు.

"ఈమధ్య నీవు మరీ గడవని స్థితిలో ఉన్నావని విన్నాను... రోజులూ అందరినీ మారుతూండేవే ... అనుకొని ప్రయోజనం ఏముంది ..నొసటరాసి వుంటుంది .ఇంతకూ?"

నోటిమీద కొట్టినట్లు మాధవశర్మ అన్నాడు "నొసటరాసివుంటుంది? ఏమిరాసివుంటుంది?...మూర్ఖుల!ఐనా నీతో నాస్థితిగడవడం లేదని అన్నదెవరు?" పళ్లు కొరికాడు, పెదవులమధ్యరేఖ క్రిందికి వాలుగా దిగిపోయింది. "ఎవరు నీతో అన్నారు? అసలు నా భోగమూ దర్జా అనుభవించేవాడు ఇంకొక డెడీ!" మిత్రుడు ఖంగారుపడ్డాడు. 'సానుభూతి ఇంతవిరసమౌతున్న, దిదేమిటి' అనుకున్నాడు, అనువయిస్తూ,

"నిన్న మాస్నేహే నుండె చెరుపౌతున్నది. ఈమధ్య ఎవరితోనూ కలిసైనా తిరగడం మానుకున్నావట ... నీమనస్సు సరిగా లేదన్నారులే...నేను ఊళ్లో లేనా...మాదామని వచ్చాను"

మాధవశర్మ లేచి నిలిచాడు. లిగించివున్న తలుపువంక చూచాడు. బైట ఎవరూ నడిచే అలికిడి లేదు.గట్టిగా కేకలు ప్రారంభించాడు.

"దొంగవెధవలు! నామనస్సెందుకు సరిగా లేదు...నన్ను చూస్తేనే జాలిపుడుతున్నదట...మూర్ఖులు! ఎవడన్నాడు! "ఏమోయ్ ఎవడితోనూ ఎందుకు కలిసి తిరగను? పద... నీతో కలిసి తిరుగుతానో లేదో...లే!"

మాధవశర్మ అదేపాళంగా ప్రక్కమీద కూలబడి అరచేయి చూచుకుంటున్నాడు.

"నాచేతిలో ధనం వుంది!" మిత్రుడు సంభ్రమితుడై చూస్తూ కూచున్నాడు. మాధవశర్మ పూర్వపువ్యక్తి కాదు. అవునని నొక్కి చెపుతున్నాడు. నిశ్చయంగా కాదు. మిత్రునికి జాలీ, అసహ్యమూ పొడమి వెళ్లిపోవటానికి కాలు రాలేదు.

మాధవశర్మ పిలిచాడు.

"జానకీ!"

వచ్చింది. కళ్లు కప్పుకున్నాడు.

"వంబగదిలోనుంచి ఎవరిఅడుగులో ఇటు వస్తున్నాయి చూడు-వెళ్లవే!" గద్దించాడు.

"ఇదేమి అన్యాయం భగవంతుడా!" అనుకున్నది జానకి. అంచులు పొర్లేకన్నీటితో లోపలికి వెళ్లిపోయింది.

మిత్రు డన్నాడు.

"ఆ టేబుల్‌మీది గ్రామఫోను రికార్డులు ఏవీ చూదాము?"

మాధవశర్మ జడుడై కూచున్నాడు. మిత్రుడే లేచి అందుకొని కవర్లు తెరుస్తున్నాడు. మాధవశర్మ లేచాడు.

"పాడిస్తేభావుంటుంది" అన్నాడు.ఫోను తెచ్చి ప్రక్కనే తెరిచాడు.

"జానకీ! ఇబురా ఓపారి" వచ్చింది.

"పిన్నులడబ్బా తీసుకురా!"

"ఎక్కడిది?"జానకి మర్యాద తెలుసుకోలేదు.గృహజీవితపుపరదాతొలగించబోయింది

"లోపల కిటికీలో వున్నది!"

పరదా కప్పివేశాడు మాధవశర్మ.

కిటికీలో లేదు, ఇంట్లో లేదని తెలుసు. జానకి చాపమీద, నిద్రలేచి ఏడుస్తున్న బిడ్డ నెత్తుకొని దొడ్డిసుమ్మంవద్ద వేపకొమ్మల మీద కాకిగూడు చూపుతూ లాలిస్తున్నది.

"జానకీ!"

మెల్లగా తిరిగి వచ్చింది.

"కన్పించ లేమా!"

"ఉహుఁ!"

మాధవశర్మకు కూడా తెలుసు ఇంట్లోనే లేదని.

"ఛీ! అవసరమైన వస్తువు కన్పించి చావదు!"

"ఇతికానండీ!"

"చావు!"

ఆవిసుగు కల్పించుకున్నది కాదు; చెయ్యవలసిన దొంగసొమ్మాదకు అంతరాత్మకృశించిపోతూ పడే బాధ.

ఫోను యూశేశాడు.

"కావలిస్తే తీసుకుపో!"

మిత్రుడు తెచ్చి సైకిల్ కారేజ్‌కి బిగించుకున్నాడు. రికార్డు సర్దుతూ మాధవశర్మ అనుకున్నాడు "ఈ పాటలు ఆకలితో కృశించి నశించాయి కామాలు"

"బైటికి వస్తావా?" అన్నాడుమిత్రుడు.

"మనస్సు సరిగా లేదు—ఎందుకు రాలేను...ఎవరన్నారు రాలేనని? ఐతే ఇప్పుడు బైట పనేమిటుందిలే" మాధవశర్మ తలుపు బిగించుకున్నాడు ప్రక్కమీద ఒరిగి అద్దం చూచుకుంటున్నాడు.

"జానకీ!"

గూటిలోనుంచి బారిపడి, తెల్లగాపచ్చగా మూలెలూ నేలను ప్రాకిన కాకిగుడ్డు చూపుతున్నది బిడ్డకు.

గోడమీదినుంచి ప్రక్కఇంటి అబ్బాయి గోపాలం దిగి వచ్చాడు.

"జానకీ!"

గోపాలంతో జానకి మెల్లగా వచ్చింది. భర్తను చూసి ఆ మెకడుపు చెరుపౌతున్నది.

మాధవశర్మ అనవసరంగా కసురుకున్నాడు "ఏంకూరలు?"

జానకి ఏమి చెపుతుంది ?

తండ్రిసంపాదించిన అఖరు సెంటురకూ అమ్మాడు. ఇప్పుడు గూటిలో కానీచేస్తే మూడు మాసాలున్నదది. ఏరోజు కారోజు మాధవశర్మహృదయం పెనవేసుకుంటున్నాడు. "చెప్పవేంజానకీనీరంతచులకనై వానుకమా!"

"అదేమిమాటండీ!"

"జానకీ! గ్రామఫోను ఇచ్చేశాను."

"ఎంత ఇస్తా నన్నారు."

"పాడించుకుంటాడట! ... వాడిపాట స్వంతంకాను పాడించుకుంటాడట!...బజే; జానకీ! మన ఇంట్లో ఎవ్వరూ తిరగట సీజే వంటావా ?"

"ఎవరు తిరుగుతారు, మీదంతా పిచ్చిగాని, ఆనమ్మ మే మీమనస్సుకు వ్యాధి తెచ్చింది."

"నాకు వ్యాధేమిటి జానకీ! నోరు తెలిసి మాట్లాడుతున్నావా ... ఇంతవరకూ ఎన్నడైనా అలాగు మాట్లాడగలిగావూ...అవును, నేను చులకనై పోయినాను — జానకీ! నే వెంగుకు చులకనగానూ?"

"మామయ్యా! అదిగో సాలీడుగూడు ఆమూల...ఎంత చక్కగా మెరుస్తున్నది మామయ్యా!" గోపాలం దగ్గరగా వచ్చాడు.

"అయ్యో! ఈగ!"

"ఈగ వాలింది దనుకో అలాగే అతుక్కుపోతుంది...వస్తుందీ...వస్తుందీ...వస్తుందీ.. పొంచి పొంచి చూస్తుంది సాలీడు...గుటుక్కున పీల్చుకుంటుంది"

"గోపాలం! ఏమి మిసలుతుందో తెలుసునా?...నాకు తెలుసు"

"చెప్పుకో!"

"నేను ఈగ ననుకో...సాలీడు ఎవరు?.. ఎవరో నాకు తెలియదు...నాటానే అనుకో ఇప్పు డేమి మిగిలాను!"

"నువ్వు మిగిలావు!" గోపాలం మాధవశర్మభుజాలపైని చేతులు వేసి ఊగుతూ నవ్వాడు.

మాధవశర్మ గొణుగుకున్నాడు.

"ఔను! నేను... నేను మిగిలాను... ఇల్లాను మిగిలాను!"

జానకి, బిడ్డకు పాలు ఇస్తూ కళ్లనిండా నీరు నింపుకున్నది.

"ఏమి మాటలండీ!"

మాధవశర్మ జానకివంక చూచాడు. పెదవుల మధ్యరేఖ క్రిందికి విరిచాడు.

"ను విక్కడే ఉన్నావా! బియ్యం?"

"ఎవరింటికి వెళ్లను ?"

"ఎవరింటికీ వద్దు...వాడికి పాలిచ్చుకుంటూ కూచో, హాయిగా వుంటుంది" కేక పెట్టాడు.

"ఎక్కడికి వెళ్లను మరి! ఇప్పటికే అన్నిఇళ్లూ మనం ఇవ్వవలసినవాటికి ఎదురుచూస్తున్నై"

"నీకు బుద్ధి లేదు!"—తిరిగి గోపాలంతో ఆట ప్రారంభించాడు.

జేబులో పంచదారచిలక తీసి.

"ఇదిగో చిలక!" అన్నాడు గోపాలం

మాధవశర్మకళ్లలో పుట్టుకనాటి ఆశ మెరిసింది. చెయ్యి బలవంతంగా రహస్యంగా లాగుకోబోయింది.

"ఇదిగో తింటావా?" ఊరించాడు గోపాలం. మాధవశర్మ మృదువుగా బేలగా అన్నాడు.

"గోపి! ఓగోపి! గోపీ!" చేలలో చిలక ఆహారముతో లాగుకోబోయినై వ్రేళ్లు, కళ్లు రెండూ పొడిచిపొడిచి చూస్తున్నవి చిలుకవంక. ఉదయంనుంచి తడి ఎరుగని నాలుక ఉగ్రత లూరింది,

జానకి ఇంట్లోనుంచి వచ్చి వాకిలివద్దనిలిచి మాచింది, నిశ్శబ్దంగా ఇక్కిళ్లుపెట్టి ఏడుస్తున్నది.

"గోపి!" పిలిచింది.

గోపీ నవ్వుతో తలతిప్పిచూచాడు.

"అది ఇవ్వు నాయనా!"

"ఉహుఁ!"

మాధవశర్మ ఉగ్రుడైనాడు. ధరించని క్రోధం పసిపిల్లడిచేతిలోని చిన్నివస్తువు కొరకు పలికివచ్చి నీదంగా అతనినొసట ఎర్రబారింది.

"పోనీ నాకివ్వు!" జానకిచేతికివచ్చింది చిలక.

"ఇదిగో!" జానకి ప్రక్కమీద విడిచింది తెచ్చి, కళ్లుకప్పుకునివున్న మాధవశర్మ తెరిచాడు. కూచున్నాడు, చేతిపట్టుకుని, తటాలున విసిరి గడపకేసి కొట్టాడు. పగిలి చెదిరి పలుకు లైపోయింది.

"జానకీ! నీవెధవచిలక ఎవడు కావాలన్నాడు?" మండిపడుతూ అద్దం తెచ్చుకుని గడ్డం నిమురుకుంటూ పంచలోనికి వెళ్లాడు.

జానకి వచ్చింది.

"ఆ ఫోనుసంగతి చూడండి, ముందు తెస్తే సాయంత్రం చూడవచ్చు దాని అమ్మకం విషయం "...అది ఒక్కటే ఇక"

"నీముక్కుపోగు లివ్వవు ఐతే?"

"అవి నాడే ఐపోయినై గా..."

"ప్రక్క ఇంటికి వెళ్లివచ్చి పొయి రాజుకునేట్టు చూడు"

"ఊ!"

చొక్కా వేసుకుని బైటికి వెడుతూ ఆప్యాయంగా జానకి చెవిలో అన్నాడు.

"ఐతే పడమటింట్లో ఎవరో మూల కూచుని పిలుస్తున్నట్టుంది...ఎవరూ లేరంటావా ?"

"మీపిచ్చి!"

"ఏ అందరికీ నేను పిచ్చివాణ్ణే! అందుకే నేను కృశించిపోతున్నాను"కటువుగా అన్నాడు.

"వెళ్లిరండీ!"

"పాయసంవాసన వేస్తున్నది. దొంగపిల్ల! చేస్తూనే చెప్పావుకావు!"

అట్టిపోసంగా నవ్వాడు.

"ఎందుకు మాటలు!"

"అదీ నీ కర్మ!...ఐనా ఒకసారి పడమటింట్లోకి వెళ్లిరా. చెయ్యి విరిగిన కుర్చీ ...బోర్లా వేసిన ధాన్యపుబుట్టా గవాక్షపు తెల్లకన్నూ, తెరిచినకిటికీ తలుపులే పడమటింట్లో ఉన్నవి.

ప్రాచీన దేవాలయాలు

(3-వ పేజీ తరువాయి)

దేవళమునకు వెళ్లి నధనదానములను దేవాలయాధికారులు గ్రామసంఘములకో, లేక మహాజన (వర్తక) సంఘములకో, లేక ప్రసిద్ధులయిన మాండలికప్రభువులకో, వృద్ధి (వడ్డీ)కి నిచ్చుచుండిరి. ఏటేటగాని, వర్షగుచుకొన్న గడువునాటికి గాని వడ్డిని తెచ్చి దేవభాండారమున జమకట్టవలయును. అటు జమకట్టరినాడు దేవభండారియో, అతనిచే నియమింపు డైనవాడో పోయి వడ్డిని, గడువు దాటపెట్టినందులకు కొంతదండమును కలిపి వసూలుచేసికొనిరచ్చును. ఈ రీతిగా దేవభండారమునందుంచ ధర్మముగా నుంచబడిన ధనము ప్రజాక్షేమముకొఱకు, వాణిజ్యాభివృద్ధికొరకు వినియోగింపబడుచుండెను.

దేవళముయొక్క వ్యవహారములన్నియు కోయిలకార్యకర్తల చేతులయందుండెను అట్టి వారు సాధారణముగా ఆయాధికారమును వంశపరంపరగా వహించియుండిరి. అది విష్ణ్వాలయమయినచో, స్థానికులు అర్చకులు, దేవభాండారి, మొదలయిన వారు దేవకార్యము చక్కచూచుచుండిరి. శివాలయ మయినచో, స్థానికులకు బరులు, చండీశ్వరుడును, చండీశ్వరుడు దేవుడు గావున అతనిస్థానికు లనబడునూ పేశ్వగులును, మిగిలినవారితోపాటు శ్రీ కార్యకర్తలుగా నుండిరి. అక్కడ ఆంధ్రదేశమున కోయిలకార్యకర్తలలో సానులు - మానులు వారిస్థానీకులుకూడ నుండినట్లు శాసనములందు కన్పట్టుచున్నది. కోయిల కార్యకర్తలు దేవకార్యములు సరిగా నిర్వహించుచు నిర్వర్తించుచుండిరో లేదో అరయుటకు రాజు తన యధికారపురుషులను ఏటేట నియమించుచు, పరీక్షించు ఆచారముండెను. ఒక్కొక్కప్పుడు రాజపురుషులు తను యధికారమును గ్రామసంఘములకు ఇచ్చి వారిస్థానికులచే పరీక్ష చేయుచుండువారు. అట్టివారికి "పరీక్ష" అని పేరుండినట్లు శాసనములనుబట్టి తెలియుచున్నది. ఈపరీక్షలు దేవకార్యములందు దోషులయినవారిని తొలగించుట గలదు. దోషులయినవారిని తొలగించుటతో ఊరకొనక,వారి వంశానుగతమైన గౌరవములను, ఆదాయములను, కట్టడులనుగూడ లాగివేసి, గ్రామములనుండి వెడలగొట్టుచుండిరి. దేవుని ద్రవ్యము అపహరించిన పాపి, ఆగ్రామమున నుండదగడని వారివిశ్వాసము.

దానం, పాలనం

దేవళములకు దానము చేసినపుణ్యాత్ములు తమధర్మములు ఆచంద్రార్కస్థాయిగా నిలుచుటకు ఎన్నెన్ని పాట్లుపడిరి. మొత్తము మీద ప్రజలందు దుర్మార్గులుండినను, పాపభీతిగలవారు ఎక్కువగలవారుండిరి. తాము చేసినదానము కాపాడవలసినదని దాతలు భావికాలపురాజులను, తనవంశజులయినను అన్యమహీపతులయినను వినయముతో నెత్తిపై చేతులు జోడించుకొని యాచించుచుండినట్లు దానఫలశ్లోకములను వ్యాసప్రోక్తము లని వ్రాయించుచుండిరి. అట్టిశ్లోకములు ఎన్నియేని కలవు. మచ్చునకు రెండింటినిమాత్రము ఇచ్చట ఉదాహరింతును.

"దానపాలనయోర్మధ్యే
దానాచ్ఛ్రేయోనుపాలనమ్
దానాత్ స్వర్గమవాప్నోతి,
పాలనాత్ అచ్యుతంపదమ్ ॥
"స్వదత్తాం ద్విసుణం పుణ్యం,
పరదత్తానుపాలనమ్,
పరదత్తాపహారేణ
స్వదత్తం నిష్ఫలం భవేత్ ॥"

అక్కడక్కడ తెనుగులోకూడా ఇట్టి వచనములే కనుపించును. "ఈధర్మము వునకు నెవ్వరేని విలోమము సేసిరేని వారాణసి ద్రచ్చినవారు; గంగకఱుతెంగపిలం వధియించినవారు; పెద్దకొడుకు గపాలమునం గుడిచినవారు."

దానము లన్నియు, పర్వదినములందు, సంక్రాంతిపుణ్యకాలములందు, అందు ముఖ్యముగా విషువసంక్రాంతులయందు అనగా, మేష తులాసంక్రమణములయందును, ఉత్తరాయణ, దక్షిణాయన పుణ్యకాలములందు, సూర్య, చంద్రగ్రహణ పుణ్యకాలములందును చేయుచుండిరి.

దేవళములు, వాటిస్థితులను మంచి స్థితియం దుంచుట రాష్ట్రమును పాలించు ప్రభువు విధిగా నుండెను — పాడుపడిన ప్రాసాదములను పునరుద్ధరించుట, జీర్ణమయి పూజాపురస్కారములు లేక దుర్దశయం దున్నవాటిని సంప్రోక్షణము చేసి మరల ప్రాణప్రతిష్ఠ చేయుట, ఆదాయములు నశించిపోయినవాటికి మరల క్షేత్రములు, ధనకనక వస్తువాహనముల నొసగుట, యిత్యాదులు రాజులకు కర్తవ్యములై యుండెను. దేవాలయము ఖిలముగాకుండు సస్తసంతానములలో నొక్కటిగావున ఆసంస్థ, ప్రజ కందరికిని ఆదరణీయమయ్యెను. ఒక్కజాతియొక్క, కాదు హిందూజాతియొక్క ఐక్యతకు, ప్రతిభకు, సంస్కృతికి, విజ్ఞానమునకు, దేవళ ముక్క ప్రధానచిహ్నమై, లాంఛనమై అలంకారము. ధర్మార్థకామమోక్షములను చతుర్విధ పురుషార్థములను సాధించి పడయుటకు, దేవళము ముఖ్యసాధనమయ్యెను. ప్రజయొక్క అఖండసంపదను, ఐశ్వర్యమును సూచించు కేంద్రమయ్యెను. వారి దైశ్వర్యతకు కారణ మయ్యెను. దేవళము అందువలన దేశచరిత్రరచనకు మూలాధారమయ్యెను. దేవసన్నిధియందు ఆచరణలోనున్న ఆచారవ్యవహారములు, సంప్రదాయములు, మర్యాదలు జాతియొక్క సంస్కృతిని అద్దమునందువలె ప్రతిఫలింపచేయుచున్నవి. పూర్వులు చనినార్గమును జూపుచు, భావికాలమున ప్రజకు మార్గదర్శిగా నుండగల జ్యోతులవలె ప్రకాశించుచున్నవి. దేవళవ్యవహారములను, స్వామి కొసగబడిన దానధర్మములను శాశ్వతముగ తెలుపుచుండుటయేగాక, రాజులయొక్కయు, రాజవంశములయొక్కయు, వీరచరిత్రలు శిలాఫలకములందు లిఖియింపబడి, సర్వకాలమును చరిత్రరచన కాధారము లగుచున్నవి. దేవాలయము చిరకాలము ప్రజానేవ యొనర్చియుండెను. ఈనాడును ప్రజోపయోగకారిగ నుండుటకు తన సాధనసంపత్తి అంతు ఇంకను గలదు. ప్రజలు కండ్లుతెరచి, పూర్వము జరిగిపోయినదానిని కొంతవఱకయినను సంస్మరించి, పాడయిపోయిన ఆమహాసంస్థను ఉద్ధరించి, తొలు లాభమును పొందుట ధర్మము. ఇంతకన్న పుణ్యకార్యము వేరొందు కానరాదు. దేవాలయములు ఉద్ధరింపబడి యుచ్చదశకు తీసుకొని రాబడునాడు దేశమునకు మరల శుభము లావహించు. దేవునిధనము నపహరించి, దేవాలయములు పాడొనరించిన కలుగళోపు కల్యాణపరంపరలు—"ఉడిగొట్టి యిటుకలుగూరిచి తులసితిన్నెలు రచియించిన బుణ్య మలవడునె?"

లూయీ ఫిషర్

(3 వ పేజీ తరువాయి)

అప్పటినుంచీ ఆతడు తన అభిప్రాయం మార్చుకోలేదు. ఆయన అన్నది ఇదీ: "ఇందులో నిజం ఏమిటంటే-గాంధీయిజం గాని, దాని లక్ష్యాలు ఇప్పుడో అప్పుడో నలిపెయ్యబడాలి. వాటి యావు రేఖలు లేకుండా చెయ్యబడాలి. చర్చిల్ ఉన్నతాధికారంలోకి వచ్చింతరువాత గాంధీతో వ్యవహరింపబడడానికి ఇది మొదటి అవకాశం. భారతజాతీయోద్యమాన్ని నిస్సందేహంగా బ్రిటిషుప్రభుత్వం సవాల్ చేసింది.

గాంధీని పడగొట్టడానికి ప్రయత్నించాలనీ, భారతజాతీయోద్యమాన్ని విభిన్నం చేయాలనీ బ్రిటిషువారు నిస్సందేహంగా సంకల్పించుకున్నారు.

గాంధీతో నేనొకవారం గడిపాను. ప్రతిరోజూ ఉదయాన లేచి 5-45 నుంచి 6-15 గాంధీతో కూడా నడకకు వెళ్లివాణ్ణి ప్రార్థనాయంత్రం ఓగంటసేపు గాంధీతో మాట్లాడేవాణ్ణి. ప్రతిదినం మధ్యాహ్నం ఆయనతోకలిసి భోంచేసేవాణ్ణి ఆయన బహు సరళమైనవాడు. కేవలం నిరాడంబరుడు. చిన్న పిల్లలతో కులాసాగా ఆడుకుంటాడు బహు ఉత్సాహికాని ఆయనలో ఓరుణం వుంది. అది కొంచెం బాధించే మాట నిజమే. ఆయనకు ఏదిమనస్సులో వుంటే దాన్ని దాచుకోకుండా పైకి అనేస్తాడు.

అనేకమంది ఇవాళ తాము జపాన్ విరోధులమని ఆంగ్లేయులూ అమెరికన్‌లూ ప్రకటించుకుంటున్నారు. ఇదివరకు జపానుకు చుకూ ఇనుము సప్లై చేసిన మహామహాధనికులే వీరంతా; జపానును సంతృప్తిపరచాలని చూచినవారే వీరంతా.

నాదృష్టిలో నిజమైన జపాన్ విరోధి ఎవరంటే జాంగ్ — కై — షేక్ ఒక్కడే కనిపిస్తున్నాడు. ఎవరు జపాన్ విరోధి ఐంది,కాంది నేల్చేతాఖత్తు ఆయనకు ఉంది. గాంధీవిషయంలో ఆయన ఏమన్నాడు? గాంధీని జపాన్ పక్షపాతిగా ఆయన నిందించలేదు. పైగా గాంధీనాదాన్ని ఆయన బలపరచి భారతస్వాతంత్ర్యాన్ని సమర్థించమని బ్రిటిష్‌ప్రభుత్వానికి సలహా ఇచ్చాడు ఇండియావిషయమై బ్రిటిష్‌ప్రభుత్వం వైఖరూరాలని ఆయన స్పష్టీకరించాడు. ఇటీవల అనేకసార్లు ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు, చర్చిల్ ప్రధానులనుద్దేశించి మళ్లీ మళ్లీ ప్రకటించాడు. ఎందుకే? గాంధీ జపాన్ విరోధనుజాంగ్ కై షేకుకు తెలుసు. వైనా పక్షపాతి అనీ తెలుసు. గాంధీచరిత్ర జాంగ్ కై షేక భావాలను అక్షరాలా రుజువుచేసింది. గాంధీతన అభిప్రాయాలను ప్రకటించేరీతి అపార్థానికి వీలుఇస్తోంది గనుక లేనిపోనివన్నీ ఆయనకు అంటగట్టడానికి అనేకమంది సాహసిస్తున్నారు.

'క్విట్ యిండియా' చరిత్ర

ఇండియాలో అపరిమితమైన దుఃఖాన్నీ నైరాశ్యాన్నీ విన్నాను. బ్రిటిష్ ప్రభుత్వం అంటే ప్రజల గౌరవాన్నీ విన్నాను ఈసందర్భాలలో దూరప్రాచ్యంలో బ్రిటిష్ శక్తికి కలిగిన పరాజయాలు దేశంలో అధీయానికి కారణం అయినవి. హాంకాంగ్, మలయా, సింగపూర్, బర్మాలను కోల్పోవడంవల్ల బ్రిటిష్‌ప్రతిష్ఠ ఇండియాలో శిథిలమయింది. బర్మాలోలాగే ఇండియాలోంచి కూడా బ్రిటిష్‌బలాలు పరుగెత్తుతాయనీ ఇండియన్స్ భయపడ్డారు. ఇంగ్లండు ఇండియాను రక్షించగలదని నమ్మకం దేశంలో ఎవ్వరికీ లేకపోయింది. ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ మందలించేదాకా బ్రిటిషు ప్రభుత్వం కదలలేదు. చివరికి బ్రిటిషు మంత్రివర్గంతరఫున సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఇండియాకు వెళ్లాడు. క్రిప్సును అప్పట్లో బ్రిటిష్ యుద్ధమంత్రివర్గంలోకి తీసుకోడానికి కారణం లేకపోలేదు. చర్చిల్ ప్రధానికి పెద్దలబలంకాక ప్రజాబలం ఆనాడు ఎక్కువగా కావలసి వచ్చింది. ఆ అవసరం తీరిపోగానే కాబినెట్‌నుంచి క్రిప్సును వెట్టిచేశారనుకోండి. ఇండియాకు క్రిప్సును పంపడం అతనికి శృంగ